క్లుప్తంగా

కూరగాయల ధరలు



దిల్‌సుఖ్‌నగర్: సరూర్‌నగర్/ వనస్థలిపురం రైతుబజార్‌లలో కూరగాయల ధరలు (కిలో.. రూపాయల్లో...) టమోటా 11, వంకాయ 18, బెండ 23, పచ్చిమిర్చి 28, కాకర 20, బీర 23, కాలిఫ్లవర్ 23, క్యాబేజీ 11, కారెట్ 33, దొండ 23, ఆలు 21, ఉల్లి 24, గోకర 21, దోస 15, సొర 09, పొట్ల 13, అరటి 09, చిక్కుడు 45, అర్వి 40, మునగ 23, చిలగడదుంప 40, బీట్‌రూట్ 19, కీర 28, ఫ్రెంచ్ బీన్స్ 40, క్యాప్సికమ్ 33. ఈ ధరలు సోమవారం 9 గంటల వరకు మాత్రమే అమలులో ఉంటాయి.

శుభాకాంక్షలు



రఘుమారెడ్డి సన్మానిస్తున్న కాలనీ సంక్షేమ సంఘ ప్రతినిధులు

చంపాపేట: కర్మన్‌ఘాట్ శ్రీధ్యానాంజినేయ స్వామివారి ఆలయ పాలక మండలి చైర్మన్‌గా నూతనంగా ఎన్నికైన నల్లా రఘుమారెడ్డిని ఆదివారం సాయిరాంనగర్, అంజిరెడ్డి కాలనీ సంక్షేమ సంఘ ప్రతినిధులు మార్యదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రఘుపతిరెడ్డి, సుధాకర్‌రెడ్డి, కృష్ణారెడ్డి, రంగారెడ్డి, వెంకటేష్, సురంజన్‌రెడ్డి, చంద్రపాల్ రెడ్డి, ముకుందరెడ్డి, చందు పాల్గొన్నారు.

ఆర్థిక సాయం



ఆర్థిక సాయం అందజేస్తున్న ఉప్పల శ్రీనివాస్‌గుప్తా

నాగోలు: కరీంనగర్ గ్రామానికి చెందిన పేద విద్యార్థి మోడెం విశాల్ స్థానికంగా ఉన్న శివశివాని డిగ్రీ కళాశాలలో బీబీఏ చివరి సంవత్సరం చదువుతున్నాడు. విద్యార్థి చదువు కోసం ఫీజు కట్టలేని పరిస్థితిలో ఉండడంతో విషయం తెలుసుకున్న ఉప్పల శ్రీనివాస్‌గుప్తా ఆదివారం నాగోలు తన నివాసానికి పిలిచి పేద విద్యార్థి చదువు కోసం ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ తెలంగాణ విభాగం నుంచి రూ.10 వేల ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో సాయి సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

ఎల్‌బీనగర్ నుంచి టికెట్ కేటాయించండి




దరఖాస్తు అందజేస్తున్న కటకం నర్సింగ్‌రావు

నాగోలు: ఎల్‌బీనగర్ నియోజకవర్గం నుంచి బీజేపీ అభ్యర్థిగా అవకాశం కల్పించాలని ఎల్‌బీనగర్ నియోజకవర్గ బీజేపీ సీనియర్ నాయకులు, ఓబీసీ మోర్చా రాష్ట్ర నాయకులు కటకం నర్సింగ్‌రావు అన్నారు. ఆదివారం ఆయన నాంపల్లిలోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో దరఖాస్తు అందజేశారు. ఈ సందర్భంగా కటకం నర్సింగ్‌రావు మాట్లాడుతూ.. గత కొన్ని సంవత్సరాల నియోజవర్గంలో ఉండి ప్రజా సమస్యలపై పోరాటం చేస్తున్నానన్నారు. పర్యవరణ పరిరక్షణకు అవేర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పలు కార్యక్రమాలు నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎల్‌బీనగర్ నియోజకవర్గం పలువురు బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

టికెట్ల కేటాయింపులో సీనియర్లకు ప్రాధాన్యమివ్వాలి

సైదాబాద్: వచ్చే ఎన్నికల్లో బీజేపీ టికెట్ల కేటాయింపులో సీనియర్‌లకు ప్రాధాన్యం ఇవ్వాలని గ్రేటర్ హైదరాబాద్ మాజీ డిప్యూటీ మేయర్ సుభాష్‌చందర్జీ కోరారు. ఆదివారం ఆయన పార్టీ రాష్ట్ర కార్యాలయంలో మలక్‌పేట నియోజకవర్గం టికెట్ కేటాయించాలని కోరుతూ దరఖాస్తు చేసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. గతంలో తాను సైదాబాద్ కార్పొరేటర్‌గా, గ్రేటర్ హైదరాబాద్ డిప్యూటీ మేయర్‌గా వ్యవహరించానని, పార్టీ ఆదేశాల మేరకు హైదరాబాద్ లోక్‌సభ అభ్యర్థిగానూ పోటీ చేశానని తెలిపారు.



మలక్‌పేట టికెట్ కోసం దరఖాస్తు చేసిన సుభాష్‌చందర్జీ

చాకలి ఐలమ్మ నేటి తరానికి ఆదర్శం

ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి

వనస్థలిపురం: తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ నేటి తరానికి ఆదర్శనీయమని ఎల్‌బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి అన్నారు. చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా ఆదివారం ఎల్‌బీనగర్ చింతల కుంట చెక్‌పోస్ట్‌లో ఐలమ్మ విగ్రహానికి పూలమాల వేసి ఆయన ఘనంగా నివాళులర్పించారు. చాకలి ఐలమ్మ ఐక్య వేదిక ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో హయత్‌నగర్ కార్పొరేటర్ నవజీవన్ రెడ్డి, మాజీ కార్పొరేటర్లు జిట్టా రాజశేఖర్‌రెడ్డి, ముద్దగౌని లక్ష్మీప్రసన్న, కొప్పుల విఠల్‌రెడ్డి, ముద్రబోయిన శ్రీనివాసరావు, ఐక్య వేదిక అధ్యక్షులు నరసింహ, ప్రధాన కార్యదర్శి చంద్రయ్య, సహాయ కార్యదర్శులు యాదగిరి, అంజయ్య, ఉపాధ్యక్షులు సాయిలు, శ్రీనివాస్, కోశాధికారి శ్రీరామ్, మల్లేష్, వెంకటేష్, ఈశ్వర్ పాల్గొన్నారు.

ఆర్‌కేపురంలో..

దిల్‌సుఖ్‌నగర్: తెలంగాణ వీరనారి పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ వర్ధంతిని ఆదివారం ఆర్‌కేపురం డివిజన్ బీజేఆర్ భవనం వద్ద ఆర్‌కేపురం డివిజన్ రజక సంఘం ఆధ్వర్యంలో నిర్వహించారు. రాష్ట్ర యువజన కాంగ్రెస్ నాయకులు చిలుక ఉపేందర్‌రెడ్డి హాజరై ఐలమ్మ కాంస్య విగ్రహానికి పూల మాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఎల్లయ్య, శ్రీశైలం, అంజి, నగేష్, శ్రీను, నగేష్, వెలిజాల శివ, విప్లవ్ పాల్గొన్నారు.



చింతలకుంటలో నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి, మాజీ కార్పొరేటర్ శ్రీనివాసరావు

బీఆర్‌ఎస్ పార్టీ ఆధ్వర్యంలో..

ఆర్‌కేపురం డివిజన్ రజక సంఘం నాయకులు ఎల్లయ్య, కంచర్ల శేఖర్ ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ వర్ధంతి కొత్తపేట బీజేఆర్ భవనం వద్ద నిర్వహించారు. అరవింద్, నగేష్, పలువురు నాయకులు ఐలమ్మ విగ్రహానికి పూల మాల వేసి నివాళులర్పించారు. శ్రీనివాస్‌రెడ్డి, రామాచారి, కొండ్ర శ్రీనివాస్, అల్లావుద్దీన్ పటేల్, ఎస్‌కే మహమ్మద్, సోమేశ్వరరావు, వెంకటేష్‌గౌడ్ పాల్గొన్నారు.

చంపాపేట చౌరస్తాలో..

చంపాపేట: మెగిలి పువ్వు నారాయణ ఆధ్వర్యంలో చంపాపేట చౌరస్తాలో ఐలమ్మ వర్ధంతిని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముద్దగౌని రామ్మోహన్‌గౌడ్ హాజరై మాజీ కార్పొరేటర్ సామ రమణారెడ్డితో కలిసి ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. రాము, లక్ష్మణ్, రాము తదితరులు పాల్గొన్నారు.

◆ చంపాపేట చౌరస్తాలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి చంపాపేట డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దాచర్లపల్లి శ్రీపాల్‌రెడ్డి హాజరై ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కృష్ణ, యాదగిరి, రవీందర్, ముత్యాల సత్యనారాయణ పాల్గొన్నారు.

నాగోలులో..

నాగోలు: పోరాట స్ఫూర్తిని ప్రపంచానికి చాటిన నిప్పు కణిక తెలంగాణ వీర వనిత చాకలి ఐలమ్మని రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ పూర్వ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్‌గుప్తా అన్నారు. ఆదివారం చాకలి ఐలమ్మ వర్ధంతిని తెలంగాణ గాడ్దే రజక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పెద్దవూర బ్రహ్మయ్య ఆధ్వర్యంలో నాగోలు సాయినగర్ కాలనీలో నిర్వహించారు. ఐలమ్మ విగ్రహానికి పూలమలవేసి నివాళులర్పించారు. బీఆర్‌ఎస్ ఎల్‌బీనగర్ ఇన్‌చార్జి రామ్మోహన్‌గౌడ్, బీజేపీ రంగారెడ్డి జిల్లా అర్బన్ అధ్యక్షుడు సామ రంగారెడ్డి, కార్పొరేటర్ అరుణసురేందర్ యాదవ్, వజీర్ ప్రకాష్‌గౌడ్ పాల్గొన్నారు.

నాగోలు చౌరస్తాలో...

నాగోలు చౌరస్తాలో చాకలి ఐలమ్మ వర్ధంతిని ఆదివారం సీపీఐ అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించారు. రాష్ట్ర చేతి వృత్తి సంఘాల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు బొమ్మగాని ప్రభాకర్‌గౌడ్, రజక సంఘం రాష్ట్ర నాయకులు, బొడ్డుపల్లి కృష్ణ పాల్గొన్ని ఐలమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. భూపతిసురేష్, మల్లేష్, చుక్కయ్య, మహేందర్, రాజేందర్, కృష్ణ, శ్రీధర్ రెడ్డి, అశోక్, సత్యయ్య పాల్గొన్నారు.



నాగోలు సాయినగర్‌లో..



చంపాపేట చౌరస్తాలో నివాళులర్పిస్తున్న రామ్మోహన్‌గౌడ్



ఆర్‌కేపురం చాకలి ఐలమ్మ విగ్రహం వద్ద..

‘అభివృద్ధిని చూసి పార్టీలో చేరుతున్నారు’



పార్టీలో చేరిన యువకులతో ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి, రవికుమార్ తదితరులు

వనస్థలిపురం: బీఆర్‌ఎస్ పార్టీ హయాంలో జరుగుతున్న అభివృద్ధి, పార్టీ సిద్ధాంతాలకు ఆకర్శితులై యువత పార్టీలో చేరుతున్నారని ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి అన్నారు. బీఆర్‌ఎస్ వనస్థలిపురం డివిజన్ అధ్యక్షులు చింతల రవికుమార్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి సమక్షంలో డివిజన్‌కు చెందిన ప్రదీప్, బలరాం వారి మిత్రులు దాదాపు 300 మంది యువకులు శనివారం రాత్రి వనస్థలిపురం కాంప్లెక్స్‌లో జరిగిన సభలో పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ తన పాలనతో ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలుస్తున్నారన్నారు. నాయకులు ఈశ్వరమ్మ యాదవ్, కుంట్లూరు వెంకటేష్‌గౌడ్, సంజయ్‌కుమార్, మధుగౌడ్, పీవీ.నర్సింహారావు, ఆనంద్‌రాజ్, నవీద్, లత, గడ్డం మల్లేష్, చాపల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యం



పనులు ప్రారంభించిన కార్పొరేటర్ శ్వేతామధుకర్‌రెడ్డి

సైదాబాద్: ఐఎస్‌సదన్ డివిజన్ పరిధిలో ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యం ఇస్తున్నామని కార్పొరేటర్ జంగం శ్వేతామధుకర్‌రెడ్డి తెలిపారు. ఆదివారం కార్పొరేటర్ డివిజన్ పరిధిలోని విష్ణునగర్ కాలనీలో నూతనంగా నిర్మించనున్న రహదారి నిర్మాణ పనులను కాలనీ సంక్షేమ సంఘం ప్రతినిధులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఐఎస్‌సదన్‌లోని కాలనీలు, బస్తీల్లో రహదారులు, డ్రైనేజీల ఆధునీకరణ, మెరుగైన తాగునీటి సరఫరా, నూతన విద్యుత్ దీపాల ఏర్పాటు, పార్కుల్లో ఆహ్లాదకర వాతావరణం పెంపునకు తగిన చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. డివిజన్ పరిధిలోని ఆయా ప్రాంతాల్లో కొనసాగుతున్న అభివృద్ధి పనులను స్థానికులు తరచూ పర్యవేక్షిస్తుండాలని కార్పొరేటర్ సూచించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ భాగ్యనగర్ జిల్లా ఉపాధ్యక్షుడు జంగం మధుకర్‌రెడ్డి, అజయ్‌రెడ్డి, విష్ణునగర్ కాలనీ సంక్షేమ సంఘం ప్రతినిధులు కె.భిక్షపతి యాదవ్, వినయ్ పాల్గొన్నారు.

మలక్‌పేటలో బీజేపీ గెలుపు ఖాయం

సైదాబాద్: మలక్‌పేట నియోజకవర్గంలో బీజేపీని గెలిపించి పార్టీ సత్తా చాటుతామని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు లింగాల హరిగౌడ్ అన్నారు. ఆదివారం ఆయన పార్టీ నాయకులతో కలిసి బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో మలక్‌పేట నియోజకవర్గం నుంచి టికెట్ కేటాయించాలని కోరుతూ దరఖాస్తు చేసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. మలక్‌పేటలో మూడు పర్యాయాలుగా గెలిచిన మజ్లిస్ ఎమ్మెల్యే నియోజకవర్గాన్ని అభివృద్ధికి ఆమడ దూరంలో ఉంచారని విమర్శించారు. ప్రధాని మోదీ సంక్షేమ పథకాలకు ఆకర్షితులవుతున్న అన్ని వర్గాల ప్రజల ఆదరణతో ఈసారి మలక్‌పేట నుంచి బీజేపీ గెలుపు సాధించడం ఖాయమని ఆయన అన్నారు.



మలక్‌పేట నుంచి పార్టీ టికెట్ కోసం దరఖాస్తు చేసిన లింగాల హరిగౌడ్

మానవాళి మనుగడలో పురాణాల పాత్ర కీలకం



గ్రంథావిష్కరణలో పాల్గొన్న బీసీ కమిషన్ చైర్మన్ కృష్ణమోహన్‌రావు, ఎమ్మెల్సీ సురభి వాణిదేవి

నాగోలు: మన పురాణాలలోని ఇతిహాసాలు నేటికీ మానవ సమాజం మనుగడకు, ధర్మాచరణకు పట్టుకొమ్మలుగా నిలుస్తున్నాయని రాష్ట్ర బీసీ కమిషన్ చైర్మన్ డాక్టర్ వకుళాభరణం కృష్ణమోహన్ రావు, ఎమ్మెల్సీ సురభీ వాణీదేవి అన్నారు. కొత్తపేట డివిజన్ స్నేహపురికాలనీలోని వేంకటేశ్వర స్వామి ఆలయంలో విశ్వసాహితి ఆధ్వర్యంలో డాక్టర్ బ్రాహ్మణపల్లి జయరాములు సభాధ్యక్షతన ‘నాటి పురాణం నేటి సమాజం’గ్రంథావిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వకుళాభరణం మాట్లాడుతూ.. అష్టాదశ పురాణాలు శ్రీ మదగ్ని, శ్రీ నారద, శ్రీ మార్కండేయ, శ్రీ వరాహ, శ్రీవామన, శ్రీవాయు, శ్రీవిష్ణు, శ్రీభాగవతం ఇలా ఒక్కొక్క పురాణం మానవాళిని రుజువర్తనతో, భక్తితో, నిజాయితీ-నిబద్ధతతో జీవనశైలిని కొనసాగించడానికి దోహదం చేస్తూనే ఉన్నాయని వారు తెలిపారు. మానవాళి మనుగడలో పురాణాల పాత్ర కీలకమైంది అన్నారు. గ్రంథం భాగాన్ని సర్వార్థ సంక్షేమ సమితి అధ్యక్షుడు, మాజీ ప్రధానమంత్రి పీవీ నరసింహారావు సోదరులు పీవీ. మనోహర్‌రావుకు, రెండవ భాగమును వాడపల్లి రాజ్యలక్ష్మికి అంకితం ఇచ్చారు. ఈ గ్రంథాల ఆవిష్కరణ-అంకితోత్సవం కార్యక్రమంలో ఆలయం చైర్మన్ వారణాసి వంశీ, విద్యావేత్తలు, కవులు రచయితలు ఆచార్య టి.గౌరీశంకర్, డాక్టర్ రమాప్రభ, ఆచార్య కడారి సత్యమూర్తి, వైఎస్సార్ మూర్తి, వి. జనార్దన్‌రావు, గొల్లపూడి పద్మావతి, తంగిరాల చక్రవర్తి, దుర్గాప్రసన్నలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీకృష్ణ గానామృతం పేరిట శ్రీమతి పద్మావతి బృందం, నైవేలి జ్ఞానాంబాళ్,పి. వాణి కుమారి, తులజ, ప్రత్యూష, శారదా సాగరి, చిలకమర్రి హరిచరణ్, బలరాం మున్నగు బృందాలు భక్తి గీతాలాపనలు చేశాయి. ఈ కార్యక్రమాలను శ్రావణి, విశ్వసాహితి, సమ్మోహన, శ్రీ గాయత్రి, ప్రియ జనని, ఏబీబీఎస్‌ఎస్ సంగీత సాహిత్య, సాంస్కృతిక సంస్థలు సంయుక్తంగా నిర్వహించాయి.

ఎల్‌బీనగర్ నుంచి టికెట్ ఇవ్వండి



హస్తినాపురం: ఎల్‌బీనగర్ నుంచి బీజేపీ అభ్యర్థిగా పోటీ చేసేందుకు తనకు టికెట్ ఇవ్వాలని ఆదివారం హస్తినాపురం డివిజన్ బీజేపీ అధ్యక్షుడు నరేశ్‌యాదవ్ పార్టీ కేంద్ర కార్యాలయంలో దరఖాస్తు చేసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. రెండు దశాబ్దాలకుపైగా తాను పార్టీలో ఉంటూ ప్రజా సమస్యలపై పోరాటం చేస్తున్నానని తనకు పోటీ చేసే అవకాశం పార్టీ కల్పిస్తే అత్యధిక మెజార్టీతో విజయం సాధించి అన్ని సమస్యలను పరిష్కరించనున్నట్లు తెలిపారు.

ఉచిత వైద్య శిబిరం

హస్తినాపురం: ఉచిత వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆర్యవైశ్య సంఘం హస్తినాపురం డివిజన్ అధ్యక్షుడు నీళ్ల మధుసూదన్ గుప్తా అన్నారు. ఆదివారం హస్తినాపురం తూర్పుకాలనీలో ఉచిత వైద్య శిబిరాన్ని కామినేని వైద్యులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దాదాపు వంద మందికి ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం ఉపాధ్యక్షుడు ఎస్.యాదగిరి, సలహాదారులు ఎస్.రవికుమార్, సంయుక్త కార్యదర్శి బాస్కర్, ఎస్. ఆంజనేయులు, అర్జున్, ప్రసాద్, ఎ.నారాయణ, ఎం.రాజు, రవీందర్, ఎం.మోహన్, ఎం.వెంకయ్య తదితరులు పాల్గొన్నారు.

మౌలిక వసతులు ఏర్పాటు చేస్తాం



కార్పొరేటర్‌కు వినతిపత్రం అందజేస్తున్న సూర్యటౌన్‌షిప్ కాలనీ వాసులు

హస్తినాపురం: డివిజన్ పరిదిలోని అన్ని ప్రాంతాల్లో మౌలిక వసతులు ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటామని హస్తినాపురం కార్పొరేటర్ బానోతు సుజాతనాయక్ అన్నారు. ఆదివారం సూర్యటౌన్‌షిప్ కాలనీలో పర్యటించి కాలనీవాసులు ఎదుర్కొంటున్న సమస్యలను కార్పొరేటర్ సుజాతనాయక్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. కాలనీలో ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని పెంచి పెద్దచేసి పర్యావరణాన్ని పరిరక్షించాలని, అలా చేసినప్పుడే పచ్చదనంతో కాలనీలు కాలుష్యరహితంగా తయారవుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు గోపిరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి, కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు అమర్‌నాథ్, ప్రధాన కార్యదర్శి మురళీధర్, టింకు, శివరాజ్, దశరథ్ తదితరులు పాల్గొన్నారు.

గాయత్రినగర్ వాసికి డాక్టరేట్

మీర్‌పేట: కార్పొరేషన్ పరిధిలోని గాయత్రి నగర్ నివాసి, వీటీ రాయల్ చిట్‌ఫండ్ చైర్మన్ కసిరెడ్డి డాక్టరేట్ పొందారు. సామాజిక సేవా విభాగంలో ఇండో ఇజ్రాయిల్ ఫ్రెండ్‌షిప్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అమెరికాకు చెందిన డేస్ప్రింగ్ క్రిస్టియన్ యూనివర్సిటీ వారు ఈ డాక్టరేట్‌కు కసిరెడ్డిని ఎంపిక చేశారు. శనివారం రాత్రి నగరంలోని బిర్లా ప్లానిటోరియం భాస్కర ఆడిటోరియంలో నిర్వహించిన కార్యక్రమంలో రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య, సినీనటి, మాజీ ఎమ్మెల్యే జయసుధ ఆయనకు డాక్టరేట్‌ను అందేశారు. ఈ సందర్భంగా వెంకటేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ.. పేదలకు తన వంతు బాధ్యతగా సాయం చేయాలనే ఉద్దేశంతో కొన్నేళ్లుగా వీటీ రాయల్ చిట్ ఫండ్ నుంచి పేద పిల్లల చదువుకు ఫీజులు, పుస్తకాలు అందజేయడం, పేదలకు వైద్యఖర్చులు, చిన్నారులకు ఉచిత గుండె ఆపరేషన్లు, ప్రభుత్వ ఆస్పత్రుల్లో వారానికి రెండు రోజులు ఆహార పంపిణీ తదితర సేవా కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. సేవలను గుర్తించి డాక్టరేట్ ఇవ్వడంతో తనపై మరింత బాధ్యత పెరిగిందన్నారు.



మలక్‌పేటలో బీజేపీ జెండా ఎగురవేస్తాం



దరఖాస్తు అందజేస్తున్న మధుసూదన్‌రెడ్డి, కార్పొరేటర్ భాగ్యలక్ష్మి

మలక్‌పేట: మలక్‌పేట నియోజకవర్గం నుంచి తనకు టికెట్ కేటాయిస్తే బీజేపీ జెండా ఎగురవేస్తానని ఆపార్టీ సీనియర్ నేత బొక్క మధుసూదన్‌రెడ్డి అన్నారు. మూసారంబాగ్ కార్పొరేటర్ భాగ్యలక్ష్మి, నియోజకవర్గ నాయకులతో కలిసి ఆదివారం నగరంలోని పార్టీ కార్యాలయంలో మలక్‌పేట అసెంబ్లీ సీటు తనకు ఇవ్వాలని కోరుతూ దరఖాస్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తన సతిమణి బొక్క భాగ్యలక్ష్మికి జీహెచ్‌ఎంసీ ఎన్నికల్లో మూసారంబాగ్ టికెట్ ఇప్పించి గెలిపించుకోవడం జరిగిందన్నారు. బీఆర్‌ఎస్, మజ్లిస్ ఆగడాలపై పోరాటం కొనసాగిస్తున్నామన్నారు. ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ సమస్య పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు రాజేష్, రంజిత్‌కుమార్, సందీప్, నర్సింహ్మా, హరీష్ తదితరులు ఉన్నారు.


సబ్బండ వర్గాలకు సంక్షేమ పథకాలు

● జీఆర్‌ఎస్ యువ నాయకుడు కార్తీక్‌రెడ్డి

హుడాకాంప్లెక్స్: రాష్ట్ర ప్రభుత్వం కుల మతాలకు అతీతంగా సంక్షేమ పథకాలు అమలు చేస్తోందని బీఆర్‌ఎస్ యువ నాయకుడు పట్లోళ్ల కార్తీక్‌రెడ్డి అన్నారు. ఆదివారం ఆయన సరూర్‌నగర్ డివిజన్ ముస్లిం మత పెద్దలు, మజీద్ కమిటీ మెంబర్స్, బీఆర్‌ఎస్ నాయకులను కలిశారు. అనంతరం కార్తీక్‌రెడ్డి మైనార్టీ సెల్ అధ్యక్షుడు సలీంను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మహేశ్వరం నియోజకవర్గ యూత్ మాజీ అధ్యక్షుడు లోకసాని కొండల్ రెడ్డి, బీఆర్‌ఎస్ నాయకులు మహ్మద్ సాధిక్, మహ్మద్ ఇస్మాయిల్, సలీం, జహీర్, హదర్‌బాషా, రజాక్, ఫయాజ్, అన్వర్ తదితరులు పాల్గొన్నారు.

నూతన కార్యవర్గం ఎన్నిక

వనస్థలిపురం: వనస్థలిపురం ముస్లిం వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని ఆదివారం వనస్థలిపురం పోలీస్‌స్టేషన్ సమీపంలోని మజీద్‌లో జరిగిన సమావేశంలో మత పెద్దలు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా మహమ్మద్ నూరుద్దీన్, ఉపాధ్యక్షులుగా షేక్‌బాబు, ముదస్సిర్, ప్రధాన కార్యదర్శిగా మహమ్మద్ అర్షద్ అలీఖాన్, కోశాధికారిగా షేక్ అజ్మల్ హుస్సేన్, సంయుక్త కార్యదర్శులుగా మహమ్మద్ జకీర్ హుస్సేన్, మహమ్మద్ రఫీయుద్దీన్, సభ్యులుగా మహమ్మద్ ఉమర్‌ఖాన్, మహమ్మద్ సాకేర్ హుస్సేన్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఎన్నికైన కమిటీ సభ్యులు మాట్లాడుతూ.. ఈ ప్రాంత సమస్యలు, ముస్లింల అభ్యున్నతి కోసం పాటుపడతామన్నారు. ఈ సమావేశంలో సయ్యద్ ఫసియుద్దీన్, అబ్దుల్లాఖాన్, ఫర్ఖుంద అలీఖాన్, హాజీ, రషీద్, ముజబుద్దీన్, అజీత్ పాల్గొన్నారు.



ప్రభుత్వ పథకాలు సద్వినియోగం చేసుకోవాలి



సమావేశంలో పాల్గొన్న రాష్ట్ర బ్రాహ్మణ సంక్షేమ పరిషత్ చైర్మన్ కేవీ.రమణాచారి

వనస్థలిపురం: బ్రాహ్మణ విద్యార్థులు బాగా చదువుకుని వృద్ధిలోకి రావాలని, రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న రాయితీలను సద్వినియోగం చేసుకోవాలని తెలంగాణ రాష్ట్ర బ్రాహ్మణ సంక్షేమ పరిషత్ చైర్మన్ కేవీ రమణాచారి అన్నారు. రాష్ట్ర బ్రాహ్మణ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం రాత్రి వనస్థలిపురం గాయత్రి భవనంలో జరిగిన కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ఆర్థికంగా వెనుకబడిన 33 మంది బ్రాహ్మణ విద్యార్థులకు చదువు కోసం అసోసియేషన్ సమకూర్చిన ఆర్థిక సహాయం చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బ్రాహ్మణులు విధిగా కుల, ఆర్థిక ధ్రువీకరణ పత్రాలను స్థానిక తహసీల్దార్ నుంచి పొందాలని సూచించారు. అసోసియేషన్ గౌరవ అధ్యక్షుడు మంగపతిరావు, అధ్యక్షులు శ్రీధర్‌రావు, ప్రధాన కార్యదర్శి లక్ష్మీనారాయణ, కోశాధికారి ప్రసాద్, కన్వీనర్ పీవీబీడీ.శర్మ, చంద్రశేఖర్‌రావు, రామకృష్ణ, శ్రీనివాసరావు, శివకుమార్ పాల్గొన్నారు.